





# మనం
## మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

మంగళవారం | 10 | అక్టోబర్ | 2023 | పేజీలు : 8




# నగారా మోగింది

**వెలువడ్డ ఎన్నికల షెడ్యూల్**

**నవంబర్ 30న ఎన్నికలు**

**డిసెంబర్ 03న కౌంటింగ్**

సిద్దిపేట, అక్టోబర్ 09, మనం న్యూస్ ప్రతినిధిః సార్వత్రిక ఎన్నికలకు నగారా మోగింది. సోమవారంనాడు ఢిల్లీలో చీఫ్ ఎలక్షన్ కమీషనర్ రాజీవ్ కుమార్ షెడ్యూల్‌కు సంబంధించిన వివరాలను వెల్లడించారు. తెలంగాణతోపాటు మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్, మిజోరాం రాష్ట్రాల్లోనూ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ఖరారు చేసింది. గత వారం రోజులుగా తెలంగాణలో ఎప్పుడైనా షెడ్యూల్ వెలువడే అవకాశం ఉందన్న ముందస్తు సమాచారంతో ఎన్నికల కమీషన్ ఎన్నికలకు సంబంధించిన పూర్తి స్థాయి కసరత్తును పూర్తి చేసి ఎన్నికలకు సమాయత్తమైంది మిగతా 2లో..

---



## 'హుస్నాబాద్' నుండే
# కేసీఆర్ ఎన్నికల నగారా

- ఈ నెల 15 న హుస్నాబాద్‌లో బహిరంగ సభ
- కారుకు సెంటిమెంట్‌గా మారిన హుస్నాబాద్
- 2018 లోనూ ఇక్కడి నుండే
- హుస్నాబాద్‌లో గులాబీ జోష్

హుస్నాబాద్,అక్టోబర్ 9,(మనం న్యూస్)ః తెలంగాణ శాసనసభ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో అధికార పార్టీ భారీ బహిరంగ సభలకు ప్రణాళిక సిద్ధం చేసింది. హుస్నాబాద్ నియోజకవర్గం నుండి అసెంబ్లీ ఎన్నికల శంఖారావాన్ని మరోసారి గులాబీ పార్టీ అధినేత సీఎం కేసీఆర్ పూరించనున్నారు. ఈ నెల 15 న తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు బీ-ఫారాలను అంద జేయనున్నారు. ఆనంతరం కేసీఆర్ హుస్నాబాద్ పట్టణంలో సాయం త్రం నాలుగు గంటలకు జరిగే బహిరంగ సభకు మిగతా 2లో..



## రాష్ట్రానికే ఆదర్శంగా
# మహిళా సమైక్య భవనం

**అనాథ వృద్ధులను కంటికి రెప్పలా కాపాడుకుంటాం**

**పని దొరకని స్థాయి నుండి పనోళ్లు దొరకని స్థాయికి వచ్చాం**

**రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు**

సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 09, మనం న్యూస్ః రాష్ట్రానికి ఆదర్శంగా సిద్దిపేటగ మహిళా సమైక్య భవనం నిర్మించుకున్నా మని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. సోమవారం సిద్ది పేట అర్బన్ మండలం ఎల్లుపల్లి శివారులో నిర్మించిన ప్రభుత్వ వృద్ధాశ్రమం, మహిళా ప్రాంగణం, జిల్లా మహిళా సమైఖ్య భవనాలను జిల్లా జెడ్పి మిగతా 2లో..

## 'హుస్నాబాద్' నుండే

# కేసీఆర్ ఎన్నికల నగారా

మొదటి పేజీ తరువాయి..

హాజరవుతారు. సీఎం కేసీఆర్ 2018 అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇక్కడి నుండే ప్రజా ఆశీర్వాద సభ పెట్టి ఎన్నికల శంఖారావాన్ని పూరించారు. హుస్నాబాద్ నుండి ప్రచారం ప్రారంభించాడం సీఎం కేసీఆర్‌కు సెంటిమెంట్. ఇక్కడి నుండి సీఎం కేసీఆర్‌కు అత్యంత సన్నిహితుడు, అంతరంగికుడు, మాజీ మంత్రి, మాజీ రాజ్యసభ సభ్యుడు కెప్టెన్.వి. లక్ష్మీకాంతరావు తనయుడు వొడితల సతీశ్‌కుమార్ ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. గులాబీ బాస్ సీఎం కేసీఆర్ ఈ నెల 15 న హుస్నాబాద్‌కు రానుండటంతో అందరి దృష్టి హుస్నాబాద్ వైపు మళ్లింది. హుస్నాబాద్ గులాబీ శ్రేణుల్లో జోష్ నెలకొంది. స్థానిక ప్రజలు, గులాబీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు ఈ విషయమై హర్షం వ్యక్తం చేస్తూ సిఎం బహిరంగ సభను పెద్ద ఎత్తున విజయవంతం చేసేందుకు సన్నద్ధమవుతున్నారు. 2018 లో సీఎం కేసీఆర్ హాజరైన ప్రజా ఆశీర్వాద సభ పెద్ద ఎత్తున విజయవంతం కావడంతో పాటు ఆ ఎన్నికల్లో గులాబీ పార్టీ అనుకున్న దాని కంటే ఎక్కువ స్థానాలు సంపాదించింది. అలాగే ఈ సారి కూడా బీఆర్ఎస్ పార్టీ ఎక్కువ స్థానాలు కైవసం చేసుకుని రాష్ట్రంలో మరోసారి అధికారంలోకి వస్తుందనే ఆశాభావాన్ని ఆ పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి. ఒక వైపు ఎన్నికల షెడ్యూలు సోమవారమే రావడం మరోవైపు సీఎం కేసీఆర్ పర్యటన కూడా ప్రకటించడంతో హుస్నాబాద్‌లో సందడి కనిపిస్తోంది.

### అదృష్టంగా భావిస్తున్నా: ఎమ్మెల్యే సతీశ్ కుమార్

సీఎం కేసీఆర్ హుస్నాబాద్‌కు రావడం అదృష్టంగా భావిస్తున్నానని, సంతోషంగా ఉందని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్ స్పష్టం చేసారు. ఎన్నికల తొలి ప్రచార సభలో పాల్గొనేందుకు సీఎం కేసీఆర్ హుస్నాబాద్ రావడం అదృష్టంగా భావిస్తున్నామని ఆయన తెలిపారు. గడిచిన పదేళ్లలో బీఆర్ఎస్ పాలనలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావుల నాయకత్వంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని అన్నారు. వేలాది కుటుంబాలకు పథకాల ద్వారా లబ్ధి చేకూరిందని ఆయన తెలిపారు. ఎంతో ప్రతిష్టాత్మకమైన గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేసామని, మిడ్ మానేరు కుడి కాలువల ద్వారా సాగునీరు తీసుకువచ్చామని, సాగునీటి వన రుల పునరుద్ధరణ పూర్తి చేసామన్నారు. చెక్ డ్యామ్‌లు నిర్మించి ఈ ప్రాంతంలో శాశ్వతంగా కరువును నిర్మూలించమని తెలిపారు. హుస్నాబాద్‌ను విద్య, వైద్యం, విద్యుత్ తో పాటు అనేక మౌలిక సదుపాయాల విషయంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చేసామని ఆయన గుర్తు చేసారు. గతంలో ఎన్నడూ లేని విధంగా హుస్నాబాద్‌ను అభివృద్ధి పరిచామన్నారు. సీఎం కేసీఆర్ హుస్నాబాద్‌కు రావడాన్ని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని, సీఎం కేసీఆర్‌కు ఘన స్వాగతం పలికేందుకు సన్నద్ధమవుతున్నారని ఆయన తెలిపారు. హుస్నాబాద్ ప్రజలు మరోసారి గులాబీ పార్టీకి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన స్పష్టం చేసారు. హుస్నాబాద్ ప్రజల ప్రేమ, ఆదరాభిమానాలు గొప్పవని, మరువలేనివని ఆయన కొనియాడారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో తన బలం, బలగం గులాబీ సైనికులేనని, వారి విశ్వాసం, నమ్మకం గొప్పవన్నారు. ఏ పార్టీకి లేని బలమైన క్యాడర్ బీఆర్ఎస్ పార్టీకి ఉన్నాయని ఆయన తెలిపారు.

# నగారా మోగింది

మొదటి పేజీ తరువాయి..

ఎన్నికలకు సంబంధించిన పూర్తి ఏర్పాట్లను చేయడంలోనూ అధికారులు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో మధ్యాహ్నం 12 గంటలకు ఎన్నికలకు నగారా మోగిస్తున్నట్లు ప్రకటించిన వెనువెంటనే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వస్తున్నట్లు చెప్పుకొచ్చారు. షెడ్యూల్ వెలువడినప్పటి నుండి కౌంటింగ్ అయ్యే వరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందని, ఎవరు అతిక్రమించినా చర్యలు ఉంటాయంటూ కూడా హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి నవంబర్ 3వ తేదీన నోటిఫికేషన్ వెలువడనుండగా నవంబర్ 10వ తేదీ నాటికి నామినేషన్‌ల ప్రక్రియ పూర్తి కావాల్సి ఉందన్నారు. 13వ తేదీన స్క్రుటినీ, 15వ తేదీన ఉపసంహారణ, నవంబర్ 30వ తేదీన ఎన్నికలు, డిసెంబర్ 3వ తేదీన ఫలితాలు వెలువడనున్నాయి. సిద్దిపేట జిల్లాలోని సిద్దిపేట, దుబ్బాక, గజ్వేల్, హుస్నాబాద్ నియోజకవర్గాల్లో 1151 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు అధికారులు నిర్ధారించారు. ఎన్నికలకు పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉన్నామని, వెనువెంటనే కోడ్ అమలులోకి వస్తుందంటూ ప్రకటించారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో కోడ్ వెనువెంటనే అమలులోకి వస్తుందని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ప్రశాంత్ జీవన్ పాటిల్ స్పష్టం చేశారు. కోడ్ అమలు ఉన్నందున ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లపై సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వివరించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఖచ్చితంగా అమలు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని, ఏవైనా ఫిర్యాదులుంటే 1950 కంట్రోల్ నెంబర్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎన్‌జిఆర్ఎస్, సీ విజిల్‌లకు వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందన ఉంటుందని, క్వాలిటీ రెస్పాన్స్‌పై దృష్టి కేంద్రీకరించామన్నారు.ప్రభుత్వ కార్యాలయాల్లో ఉన్న పొలిటికల్ ఫంక్షనరీ ఫోటోలను 24 గంటల్లోగా ప్రభుత్వ స్థలాల్లో ఏర్పాటు చేసిన రాజకీయ పార్టీల బ్యానర్లు, గోడపత్రికలను 48 గంటల్లోగా, ప్రైవేటు స్థలాల్లో సంబంధిత యజమానులు ఒప్పుకోని పక్షంలో 72 గంటల్లో తొలగించేందుకు ఆదేశాలు జారీ చేశామన్నారు. 2023 అక్టోబర్ 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన వ్యక్తులు ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం నవంబర్ 1 వరకు ఉందని, సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎన్నికలకు సంబంధించిన అనుమతులన్నీ సువిధ యాప్ ద్వారానే కోరాలని రిటర్నింగ్ అధికారి ఆన్‌లైన్‌లోనే అనుమతులిస్తారన్నారు. ఎవరైతే ముందుగా అనుమతి కోసం దరఖాస్తు చేసుకుంటారో వారికే ముందస్తు ప్రియారిటీగా అనుమతులిస్తామన్నారు. పొలిటికల్ అడ్వటైజ్‌మెంట్‌లు ఎంసిఎంసి ద్వారా అనుమతి తీసుకొని తదనంతరమే ఇవ్వాలన్నారు. 80 సంవత్సరాలు పైబడిన ఓటర్లు, దివ్యాంగ ఓటర్లకు ఇంటి వద్దే ఓటు వేసే అవకాశం కల్పిస్తున్నామన్నారు. పొలిటికల్ పార్టీలు ప్రతి పోలింగ్ కేంద్రానికి ఒక బూత్ లెవల్ ఏజెంట్‌ను నియమించాలన్నారు. జిల్లాలో ప్రతి నియోజకవర్గానికి మూడు ఎంసిసి టీమ్‌లను, మూడు వీడియో సర్వైలెన్స్ టీమ్‌లను, మూడు స్టాటిస్టిక్ సర్వైలెన్స్ టీమ్‌లను ఏర్పాటు చేశామన్నారు. స్వేచ్ఛాయుత ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికలు జరిగేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. జిల్లాలోని 28 లైసెన్స్ గన్‌లను అక్టోబర్ 16వ తేదీలోగా సమీప పోలీస్ స్టేషన్‌లో అందజేయాలని నోటీస్‌లు జారీ చేశామని, ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యాక తిరిగి అందజేస్తామన్నారు.







# రాష్ట్రానికే ఆదర్శంగా మహిళా సమైక్య భవనం

మొదటి పేజీ తరువాయి..

చైర్‌పర్సన్ రోజాశర్మతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రూ. 1.10కోట్లతో సిసి కెమెరాలు, ఫర్నీచర్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మహిళలు, బాలల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టామని, సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో గృహహింస బాధితుల కోసం భరోసా సెంటర్, సఖి సెంటర్, ఉద్యోగాలు చేసే మహిళల కోసం ఉమెన్స్ వర్కింగ్ హాస్టల్, బాల రక్షా భవన్ తదితర భవనాలు అవసరమైన వారు ఉపయోగించుకునేలా నిర్మించుకున్నామన్నారు. అనాథ వృద్ధులను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. మహిళా ప్రాంగణంలో మహిళలకు వృత్తిపరమైన శిక్షణ ఇస్తామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో రెండు పంటలు పండి భూమికి బరువు అయ్యేంత వరి ధాన్యం సాధించామన్నారు. పల్లెల్లో పని దొరకని స్థాయి నుండి పనోళ్లు దొరకని స్థాయికి అభివృద్ధి సాధించామన్నారు. దేశం మొత్తం తెలంగాణ అభివృద్ధి వైపు చూస్తుందని, దీని వెనుక తొమ్మిదేళ్ల కష్టం దాగి ఉందన్నారు. ఇన్ని సంక్షేమ పథకాలు, పనులు తెలంగాణ రాష్ట్రం సిద్ధిస్తేనే సాధించుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, సుడా చైర్మన్ మారెడ్డి రవిందర్‌రెడ్డి, జిల్లా రైతుబంధు అధ్యక్షులు వంగ నాగిరెడ్డి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ వంగ ప్రవీణ్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### -యూనియన్ బ్యాంక్ ప్రారంభోత్సవం

సిద్దిపేట రూరల్ మండలం ఇర్కోడు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్‌ను మంత్రి హరీష్‌రావు సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు బ్యాంకింగ్ సేవలను గ్రామీణ స్థాయిలో అందుబాటులోకి తీసుకురావడం ద్వారా ఆర్థిక లావాదేవీలతోపాటు ప్రజలకు బ్యాంకుల పట్ల విశ్వాసం పెరుగుతుందన్నారు. దిన దినాభివృద్ధి చెందుతున్న ఇర్కోడు గ్రామంలో యూనియన్ బ్యాంకు వారు శాఖను ప్రారంభించడం సంతోషంగా ఉందని, స్థానిక ప్రజలందరూ యూనియన్ బ్యాంక్ వారు అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇకపై ఇర్కోడు ప్రజలకు క్రాప్ లోన్‌తోపాటు బ్యాంక్ సంబంధిత ఏ చిన్న పనికైనా సిద్దిపేటకు వెళ్లే ఇబ్బంది లేకుండా నేరుగా తమ గ్రామంలోనే సంప్రదించి పనులు చకచకా పూర్తి చేసుకునేందుకు ఇదొక సదవకాశమన్నారు. స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత సిద్దిపేట జిల్లా రూపురేఖలు మారిపోయాయని సిద్దిపేట నియోజకవర్గ సరిహద్దు వరకు ఫోర్‌లేన్ రహదారి నిర్మించుకుంటున్నామన్నారు. ఇందులో భాగంగా మెదక్ రోడ్డులోని తిమ్మాపూర్ గ్రామం వరకు తోర్నాల, ఇర్కోడు, బూర్గుపల్లి గ్రామాల మీదుగా నాలుగు లేన్ల రహదారి డివైడర్ రెండు వైపులా వెలుగులు విరజిమ్మేలా వీధి దీపాలు ఏర్పాటు చేయనున్నామన్నారు. అనంతరం ఇర్కోడులో 24 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూమ్ పట్టాలను అందజేశారు.

### -మన ఆరోగ్యం మన చేతుల్లోనే

ప్రజలు తమ ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు పరీక్షించుకుంటూ ఆరోగ్యవంతమైన జీవనాన్ని గడపాలని, మన ఆరోగ్య సంరక్షణ మన చేతుల్లోనే ఉందని మంత్రి పేర్కొన్నారు. సిద్దిపేట పట్టణంలోని మోడ్రన్ బస్టాండ్‌లో సెల్ఫ్ ఆటోమేటిక్ బిపి చెకప్ మిషన్ కేంద్రాన్ని జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమా అగ్రవాల్‌తో కలిసి మంత్రి హరీష్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా మంత్రి మాట్డాతూ చాలా మంది ప్రజలు బిపితో బాధపడుతున్నామన్న విషయాన్ని గ్రహించక ఆరోగ్యం పట్ల శ్రద్ధ పెట్టకపోవడంతో కార్డియాటిక్ స్ట్రోక్ వచ్చి ఆకస్మిక మృత్యువాత పడుతున్నారన్నారు. మోడ్రన్ బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన ఈ యంత్రం ద్వారా బిపి పరీక్ష చేయించుకొని మీ ఆరోగ్యాన్ని మీరే పరిరక్షించుకోవ చ్చన్నారు. దేశంలో ఇప్పటికే 24 శాతం మంది ప్రజలు రక్తపోటు, బిపితో బాధపడుతున్నారని, వారి ఆరోగ్యం కాపాడాలనే సదుద్దేశంతో బిపి చెకప్ మిషన్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. సిద్దిపేటలో రద్దీ ఎక్కువగా ఉండే మోడ్రన్ బస్టాండ్, ఎక్స్‌ప్రెస్ బస్టాండ్, కోమటి చెరువు – డైనోసార్ పార్కు, రూబీ నెక్లెస్ రోడ్డు సమీకృత వెజ్ అండ్ నాన్‌వెజ్ మార్కెట్, కలెక్టరేట్ వద్ద బిపి పరీక్షించుకునే నూతన యంత్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.



# అడ్డుకున్న చేతులే హారతులు పడుతున్నాయి

**-మత్స్యకార్మికుల జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యం**

**-మల్లన్న సాగర్‌లో చేప పిల్లలు విడుదల చేసిన ఎంపి ప్రభాకర్‌రెడ్డి**



తొగుట, అక్టోబర్ 09, మనం న్యూస్ః మల్లన్న సాగర్ ప్రాజెక్టు వద్దంటూ ఆరోజు అడ్డుకున్న చేతులే నేడు గోదారమ్మకు హారతులు పడుతున్నాయని మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. సోమవారం మల్లన్న సాగర్ ప్రాజెక్టులో మత్స్యశాఖ ద్వారా 27 లక్షల చేప పిల్లల విడుదల కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ ప్రాజెక్టు నిర్మిస్తామంటే మల్లన్న ప్రాజెక్టు నిర్మాణం జరగకుండా వందలాది కేసులు కోర్టుల్లో వేసి అడ్డుకునే ప్రయత్నం చేశారన్నారు. తెలంగాణ వస్తే నీళ్లు, నిధులు, నియామకాలు వస్తాయని ఉద్యమ నాయకుడిగా కేసీఆర్ చెప్పడం జరిగిందని, నేడు సీఎంగా చేసి చూపించడం జరుగుతుందన్నారు. సీఎం కేసీఆర్ జిల్లా వాసి కాబట్టి ప్రాజెక్టులను వేగంగా పూర్తిచేసుకోవడం జరిగిందన్నారు. ఇక్కడి ప్రాంత రైతుల కోరిక మేరకు కూడవెల్లి వాగుకు నీటి వదిలి పంట పొలాలకు ప్రాణం పోయాలని నీళ్ల వదిలి కూడవెల్లిని జీవనదిగా మార్చుకున్నామన్నారు. ఒకప్పుడు కరువు కాటకాలతో కొట్టుమిట్టాడిన ప్రాంతం నేడు గోదావరి జలాలతో సస్యశ్యామలం అవుతుంటే ఓర్వలేకనే ప్రతిపక్షాలు కూడవెల్లి వాగులో పారుతున్న గోదావరి జలాలను చూసి మాట్లాడాలన్నారు. గ్లోబల్స్ ప్రచారాన్ని ప్రజలు నమ్మరని, ఇప్పటికైనా ప్రతిపక్షాలు వాస్తవాలు తెలుసుకోవాలన్నారు. 60 ఏళ్ల సమైఖ్యాంధ్ర పాలనలో చిన్న కాలువ, చెరువునైనా తవ్వారా అని ఆయన ప్రశ్నించారు. కరెంటు మీద ఏడాదికి 50 వేల కోట్లు, రైతుబంధు కోసం రూ. 60 వేల కోట్లు, రైతుబీమా కోసం రూ. 5300 కోట్లు, చెక్‌డ్యామ్‌ల నిర్మాణానికి రూ. 2000 కోట్లు ఖర్చు చేస్తూ రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామన్నారు. మల్లన్న సాగర్ నిర్మాణం కోసం త్యాగం చేసిన ముంపు గ్రామాల ప్రజలకు ఏమి చేసినా తక్కువేనని, వారి రుణం తీర్చుకోలేనిదన్నారు. స్కిల్ పరీక్షలు లేకుండానే 630 మందికి లైసెన్స్‌లు అందించడం జరుగుతుందన్నారు. ముదిరాజ్‌ల అభ్యున్నతకిఇ ప్రభుత్వం కట్టుబడి ఉందని, సీఎం కేసీఆర్‌కు అండగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా



మల్లన్న సాగర్‌లో గోదారమ్మకు పూలు చల్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి మల్లేశం, సొసైటీ ఛైర్మన్ కె. హరికృష్ణారెడ్డి, వైస్ ఎంపిపి బాసిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, ఏఎంసి ఛైర్మన్ దోమల కొమురయ్య, మండల పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షులు బోధనం కనకయ్య, కో ఆప్షన్ సభ్యులు ఎండి. కలీమొద్దీన్, సర్పంచ్‌లు సిరినేని గోవర్ధన్‌రెడ్డి , తోయేటి ఎల్లం, బొడ్డు నర్సింలు, ఎంపిటిసి ఏల్పుల స్వామి, మత్స్యశాఖ డైరెక్టర్లు వెంకటేశం, అక్కారం సత్తయ్య, సందీప్, మార్కెట్, సొసైటీ, వైస్ ఛైర్మన్‌లు కంది రాంరెడ్డి, కుర్మ యాదగిరి, మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఉల్లెంగుల సాయికుమార్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు చిలువేరి రాంరెడ్డి, మల్లారెడ్డి మండల యూత్ అధ్యక్షులు మాదాసు అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడి కేంద్రంలో దొంగల చేతివాటం

## పాలు, గుడ్లు ఇతర సామాగ్రి దొంగిలింత

మిరుదొడ్డి, అక్టోబర్ 09, మనం న్యూస్ః అంగన్‌వాడి కేంద్రంలో దొంగలు పడి లూటీ చేసిన సంఘటన మిరుదొడ్డి మండల పరిధిలోని ధర్మారం గ్రామంలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. అంగన్‌వాడి కేంద్రంలో గత రాత్రి గుర్తు తెలియని దుండగులు తాళాలు పగులగొట్టి చోరీకి పాల్పడ్డారు. రోజుమాదిరిగానే శనివారం కేంద్రానికి తాళం వేసి వెళ్లడం జరిగిందని అంగన్‌వాడి టీచర్ రేణుక తెలిపారు. సోమవారం ఉదయం పాఠశాల





తెరవడానికి వచ్చే సరికి తాళం పగులగొట్టి ఉందన్నారు. అంగన్‌వాడి కేంద్రంలోకి వెళ్లి చూడగా పిల్లలకు సంబంధించిన గుడ్లు, పాలు, పప్పులతోపాటు ప్లేట్లు, గ్లాసులు దొంగలు ఎత్తుకెళ్లినట్లు గుర్తించారు. వెంటనే స్థానికులతో పాటు పోలీసులకు సమాచారం అందించారు. అంగన్‌వాడిలో చోరీ జరిగిన విషయం గ్రామంలో తెలియడంతో గ్రామస్తులు ఆందోళనకు గురవుతున్నారు. చోరీకి పాల్పడిన దొంగలను పోలీసులు వెంటనే గుర్తించి శిక్షించాలని డిమాండ్ చేశారు.



# రెవెన్యూ డివిజన్ ప్రకటించాలని సెల్ టవర్ ఎక్కిన నాయకులు

చేర్యాల, అక్టోబర్ 09, మనం న్యూస్ః చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా వెంటనే ప్రకటించాలని కోరుతూ జేఏసి నాయకులు సోమవారం చేర్యాల పట్టణంలో సెల్ టవర్ ఎక్కి నిరసన తెలిపారు. జేఏసి నాయకులు అందె అశోక్, తాడెం ప్రశాంత్, బోయిని మల్లేశంలు రెవెన్యూ డివిజన్ రాకపోవడానికి కారణమైన ఎమ్మెల్యే, బిఆర్‌ఎస్



నాయకులు రాజీనామా చేయాలని నినాదాలు చేశారు. వెంటనే సీఎం స్పందించి చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని, డివిజన్‌గా ప్రకటించే వరకు సెల్ టవర్ నుండి దిగేది లేదని నినాదాలు చేశారు. మూడు గంటల పాటు సెల్ టవర్ పైనే నిలబడి నినాదాలు చేస్తుండడంతో ఎస్ఐ భాస్కర్ రెడ్డి ఘటనా స్థలానికి చేరుకొని వారికి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ వారు సెల్ టవర్ నుండి దిగకుండా ఉండి నినాదాలు చేశారు. దీంతో తహసీల్దార్ రాజేశ్వర్‌రావు, జేఏసి నాయకులు రామగల్ల పరమేశ్వర్, పుర్మ ఆగంరెడ్డి, వెంకటమావో అంబటి అంజయ్య, జేఏసి నాయకులు భారీ ఎత్తున తరలి వచ్చి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. కాంగ్రెస్ చేర్యాల మండల అధ్యక్షులు ఆది శ్రీనివాస్ తన లెటర్ ప్యాడ్ ద్వారా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కోసం తాను బాధ్యత తీసుకుంటానని సంతకం చేసి చదివి వినిపించారు. అనంతరం తహసీల్దార్, ఆర్డీఓకు ఫోన్ చేసి జేఏసి నాయకులతో మాట్లాడించి హామీ ఇప్పించడంతో శాంతించారు.

# ఏఐవైఎఫ్ రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయండి

## ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కనుకుంట్ల శంకర్

సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 09, మనం న్యూస్ః అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర 2వ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కనుకుంట్ల శంకర్ పలుపునిచ్చారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర 2వ హాసభల గోడ పత్రికలను సిద్దిపేట జిల్లా కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జనగాం రాజకుమార్‌తో కలిసి సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్య వైద్యం, ఉపాధి హక్కుల సాధన కోసం వేఐవైఎఫ్ నిరంతరం పోరాటం చేస్తుందని, పాలకులు అవలంభిస్తున్న యువజన వ్యతిరేక విధానాలపై రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహించిన చరిత్ర ఏఐవైఎఫ్‌కు ఉందన్నారు. నిరుద్యోగ యువత పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చిన్న చూపు చూస్తున్నాయని, ఉపాధి కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యాయన్నారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర 2వ మహాసభలు హైదరాబాద్‌లో అక్టోబర్ 29, 30వ తేదీలలో నిర్వహించబడుతాయిని, ఈ సభలకు అధిక సంఖ్యలో నిరుద్యోగ యువత కదలి హాజరై విజయవంతం చేయాలని కోరారు.




ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ బిచ్చల శ్రీనివాస్, కందుకూరు అంతయ్య, యువ మహిళా జిల్లా కన్వీనర్ రాయకుంట మంజుల, శ్రీనివాస్, ప్రవీణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల సొసైటీలను పునరుద్ధరించాలి

## -మల్లన్న సాగర్‌లోకి చేప పిల్లల విడుదల

## -దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు

తొగుట, అక్టోబర్ 09, మనం న్యూస్ః మల్లన్న సాగర్ ముంపు గ్రామాల సొసైటీ సభ్యులందరికీ గతంలో రద్దయిన సభ్యత్వాలను పునరుద్ధరించాని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు కోరారు. తొగుట మడలంలోని తుక్కాపూర్ వద్ద మల్లన్న సాగర్ రిజర్వాయర్‌లో సోమవారం 27 లక్షల చేప పిల్లలను దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లన్న సాగర్ రిజర్వాయర్‌లో చేపల పెంపకంకై అవకాశం ఇవ్వాలని గత కొన్ని సంవత్సరాలుగా మత్స్యకారులు చేస్తున్న పోరాటం ఫలించిందని, మల్లన్న సాగర్ రిజర్వాయర్‌లో చేపల పెంపకం కోసం అవకాశం





ఇవ్వాలని అసెంబ్లీ వేదికగా ప్రభుత్వంపై పలుమార్లు మత్స్యకారుల తరుపున తాను డిమాండ్ చేయడం జరిగిందన్నారు. ముంపు గ్రామాలతోపాటు ఈప్రాజెక్టులో నష్టపోయిన తొగుట మండల ముదిరాజ్‌లకు కొత్త సొసైటీ నిర్మాణానికి అవకాశం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇక్కడి ప్రాంత మత్స్యకారులు ఇదే విషయమై హై కోర్టుకు వెళ్లి ఆర్డర్ తెచ్చుకున్నా రాష్ట్ర ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తుందని మండిపడ్డారు. చేపలు పట్టడానికి మత్స్యకార్మికులకు పూర్తి హక్కు ఇవ్వాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. అన్ని గ్రామాల సభ్యులకు తిరిగి సభ్యత్వం వచ్చే విధంగా చూడాలని సంబంధిత మత్స్యశాఖ అధికారులను ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీజేపి మండల పార్టీ అధ్యక్షులు తుక్కాపూర్ గ్రామ సర్పంచ్ చిక్కుడు చంద్రం ముదిరాజ్, బీజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి విభీషణ్‌రెడ్డి, అక్కారం సత్తయ్య, చందు తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాలకు అండగా ప్రభుత్వం

### ఆర్థిక సాయం అందించిన

### ఎస్సీ ఎస్టీ కమీషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య



మిరుదొడ్డి, అక్టోబర్ 09, మనం న్యూస్ః అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఎస్సీఎస్టీ కమీషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. సోమవారం భూంపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన కుర్ర లక్ష్మి, బక్కి లింగవ్వ కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ ఇరు కుటుంబాలకు రూ.5 వేల చొప్పున ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు అయితం శ్రీనివాస్, స్వామి, మల్లయ్య, ప్రవీన్, సురేష్, నవీన్, రాజేందర్, కృష్ణతోపాటు తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే రఘునందన్‌రావు కృషితో యువతకు లైసెన్స్‌ల పంపిణీ



మిరుదొడ్డి, అక్టోబర్ 09, మనం న్యూస్ః దుబ్బాక నియోజకవర్గ యువతీ యువకులకు లైసెన్స్‌లు అందించాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే రఘునందన్‌రావు తన సొంత ఖర్చుతో డ్రైవింగ్ లైసెన్స్‌అందించడం జరుగుతుందని బీజేపి నాయకులు కాసులాబాద్ భాను అన్నారు. సోమవారం మిరుదొడ్డి మండల పరిధిలోని కాసులాబాద్ గ్రామంలో సుమారు 50 మంది యువతీ యువకులకు లెర్నింగ్ లైసెన్స్‌లు అందజేశారు. ఈ సందర్భంగా బీజేపి నాయకులు మాట్లాడుతూ డ్రైవింగ్ లైసెన్స్ లేని యువతీ యువకులకు ఎమ్మెల్యే తన సొంత ఖర్చులతో లైసెన్స్‌లు ఇప్పించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు రాజు, కర్నాకర్, భానుతోపాటు తదితరులు ఉన్నారు.

# బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



దౌల్తాబాద్, అక్టోబర్ 09, మనం న్యూస్ః దౌల్తాబాద్ మండల పరిధిలోని సూరంపల్లి గ్రామ ఉప సర్పంచ్ బొల్లం స్వామి తండ్రి బొల్లం కిష్టయ్య మృతి చెందిన విషయం తెలుసుకొని సోమవారం ఎమ్మెల్యే రఘునందన్‌రావు పరామర్శించారు. ఆయన వెంట శక్తి కేంద్ర ఇంచార్జ్ ముత్యాల శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు కెంబసారి మల్లేష్, బీజేపి సీనియర్ నాయకులు భూపతి రెడ్డి, తోడంగి రాజు, తోడంగి స్వామి, తైల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# సాంప్రదాయ విలువలు నేర్పించాలి

### మెట్‌పల్లి సర్పంచ్ సింగిరెడ్డి విజయ వినయ్‌రెడ్డి



చిన్నకోడూరు, అక్టోబర్ 09, మనం న్యూస్ః సాంప్రదాయ విలువలతో కూడిన జీవితం పిల్లలకు నేర్పించాలని మెట్‌పల్లి సర్పంచ్ సింగిరెడ్డి విజయ వినయ్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో టిఎస్ఐఆర్‌డి నేషనల్ కమీషన్ ఫర్ ఎన్‌సిడబ్ల్యు శిక్షణ తరగతులకు ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో మహిళలు పురుషులతో సహా అన్ని రంగాల్లో ముందుకు వెళ్తున్నారని, పురుషులతో ఏ రంగంలో కూడా మహిళల ప్రాధాన్యత తగ్గలేదన్నారు. సాంప్రదాయాలు, ఆచా రాలు, విలువలపై తమ పిల్లలకు అవగాహన కల్పించాలని కోరారు. వరకట్న వేధింపులు, లైంగిక వేధింపులు, గృహహింస తదితర చట్టాలపై ప్రతి మహిళ అవగాహన కలిగి ఉండాలన్నారు. తన సంతోషాలను, స్వేచ్ఛను పక్కన పెట్టి ప్రతి మహిళ కుటుంబ అవసరాలకు పరితపిస్తూ ఉంటుందని, మహిళలు పడే కష్టాలను పురుషులు గుర్తించాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఆడ, మగ తేడా లేకుండా సమానంగా పెం చాలని, అప్పుడే సమాజంలో సరైన గుర్తింపు లభిస్తుందన్నారు. మహిళా సర్పంచ్‌లలో మెట్‌పల్లి సర్పంచ్ శిక్షణ తరగతులకు హాజరవడంపై మండల వ్యాప్తంగా ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

# పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ



తొగుట, అక్టోబర్ 09, మనం న్యూస్ః భూమి కోసం భుక్తి కోసం తెలంగాణ విముక్తి కోసం పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ అని తొగుట సర్పంచ్ పాగాల కొండల్‌రెడ్డి కొనియాడారు. సోమవారం మండల కేంద్రంలో ఐలమ్మ విగ్రహం ఏర్పాటు కోసం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రజకుల ఐక్యత కోసం వారి ఆత్మగౌరవ ప్రతీక ఐలమ్మ అన్నారు. రజాకార్లపై పోరాటం చేసిన మహాయోధురాలు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చెన్నయ్య, యాదయ్య, బాల్‌నర్సు, యాదయ్య, నర్సయ్య, సత్తయ్య, నర్సయ్య , యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# హ్యాట్రిక్ విజయం బిఆర్ఎస్‌దే

### రికార్డు మెజార్టీ హరీష్‌రావుదే

### బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తడిసిన సుమన్‌రెడ్డి



సిద్దిపేట, అక్టోబర్ 09, మనం న్యూస్ ప్రతినిధిః ప్రగతి పథంలో దూసుకుపోతున్న బిఆర్ఎస్ పార్టీ ముచ్చటగా మూడోసారి హ్యాట్రిక్ విజయం నమో దు చేయడం ఖాయమని, సిద్దిపేట నియోజకవర్గంలో హరీష్‌రావు అఖండ మెజార్టీని సాధించడం తథ్యమని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తడిసిన సుమన్‌రెడ్డి అన్నారు. అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ దేశానికి దిక్సూచిగా మారిందన్నారు. ఏ వర్గాన్ని విస్మరించకుండా సమగ్రాభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్న బిఆర్ఎస్ వెంటే ప్రజలంతా ఉన్నారన్నారు. ఎన్నికల ముందు ప్రతిపక్షాల జిమ్మిక్కులు, మ్యాజిక్కులు ఎంతమాత్రం పని చేయవన్నారు. సిద్దిపేట నియోజకవర్గమే తన కుటుంబంగా సిద్దిపేట ప్రజల ఆత్మ గౌరవం పెంపొందించడమే ఏకైక లక్ష్యంగా రోజుకు 18 గంటలు పని చేస్తున్న నిరంతర ప్రజా నాయకుడు హరీష్‌రావు రాబోయే ఎన్నికల్లో గతంలోని మెజార్టీని బద్ధలు కొట్టి రికార్డు మెజార్టీని సాధించడం ఖాయమన్నారు. దశాబ్దాల కలను ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వాదంతో సుసాధ్యం చేసిన డైనమిక్ లీడర్ హరీష్‌రావు అని, ప్రతి ఒక్కరు ఈ పది రోజులు హరీష్‌రావు కోసం పని చేస్తే ఐదేళ్లు సిద్దిపేట ఖ్యాతిని పెంచే విధంగా హరీష్‌రావు పని చేస్తాడన్న నమ్మకం ఉందని, రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గంలోని ప్రజలంతా హరీష్‌రావు వెంటే ఉండి రికార్డు మెజార్టీని అందించడం ఖాయమన్న ధీమా వ్యక్తం చేశారు.

# జిల్లా సివిల్ సప్లై సభ్యులుగా బోనాల నర్సింలు



సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 09, మనం న్యూస్ః సిద్దిపేట జిల్లా సివిల్ సప్లై సభ్యులుగా మరొకరు నియామక మ య్యారు. సిద్దిపేట పట్టణా నికి చెందిన బోనాల నర్సింహులు జిల్లా సివిల్ సప్లై సభ్యులుగా నియమితులయ్యారు. నర్సింలు బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుండి క్రియాశీలకంగా పని చేస్తూ పార్టీలో కీలక పాత్ర పోషిస్తూ వస్తున్నారు. ఈ మేరకు ఆయనకు జిల్లా సివిల్ సప్లై సభ్యులుగా సోమవారం అవకాశం దక్కింది. సామాజిక సేవలో నిరంతరం భాగస్వామ్య మవుతున్న నర్సింలుకు ఉద్యమకారునికి దక్కిన గౌరవంగా పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్ రావాలి

## ఎల్లారెడ్డిపేట గౌడ సంఘం భవనానికి భూమిపూజ

### -ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు

### -ఎంపి కత్త ప్రభాకర్‌రెడ్డి



తొగుట, అక్టోబర్ 09, మనం న్యూస్ః రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ ముచ్చటగా మూడోసారి అధికారంలోకి రాగానే హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా కేసీఆర్ అధికారంలోకి రావడం ఖాయమని మెదక్ ఎంపి, దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ఎల్లారెడ్డిపేట ఎల్లమ్మ దేవాలయంలో హ్యాట్రిక్ సీఎం కేసీఆర్ కావాలని బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావాలని సోమవారం ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనసు పవిత్రమైతే ప్రకృతి, దైవం సహకరిస్తుందని, సీఎం కేసీఆర్ రాష్ట్ర అభివృద్ధి సంక్షేమానికి కృషి చేస్తుంటే వరుణుడు కరుణిస్తూ కరువు లేకుండా చూస్తున్నాడన్నారు. అమ్మవారి దయతో సీఎం కేసీఆర్ మూడవసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. అనంతరం ఎంపి నిధుల ద్వారా ఎల్లారెడ్డిపేటలో నిర్మించనున్న గౌడ సంఘం భవానికి భూమిపూజ చేశారు. దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధి సంక్షేమానికి తాము కట్టుబడి ఉన్నామని ఆయన పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వెంకట నర్సింహారెడ్డి, సొసైటీ ఛైర్మన్ కె. హరికృష్ణారెడ్డి, వైస్ ఎంపిపి బాసిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, ఏఎంసి ఛైర్మన్ దోమల కొమురయ్య, మండల పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షులు బోధనం కనకయ్య, కో ఆప్షన్ సభ్యులు ఎండి కలీమొద్దీన్, సర్పంచ్‌లు సిరినేని గోవర్ధన్‌రెడ్డి, తోయేటి ఎల్లం, బొడ్డు నర్సింలు, ఎంపిటిసి వేల్పుల స్వామితోపాటు తదితరులు పాల్గొన్నారు.

## దళిత జర్నలిస్టులకు దళితబంధు అమలులో జాప్యమెందుకు?



సిద్దిపేట రూరల్, అక్టోబర్ 09, మనం న్యూస్ః రాష్ట్ర ప్రభుత్వం దళితుల సంక్షేమం కోసం, వారి ఆర్థిక స్వావలంబన కోసం ప్రవేశపెట్టిన దళితబంధు పథకం దళిత జర్నలిస్టులకు అమలు చేయడంలో ఎందుకు జాప్యం జరుగుతుందని దళిత వర్కింగ్ జర్నలిస్టు వెల్ఫేర్ సొసైటీ జిల్లా నాయకులు పల్లెటూరు ప్రసాద్, దుబ్బాక నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఇస్తారిగల్ల ఎల్లం అన్నారు. సోమవారం సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డికి దుబ్బాక నియోజకవర్గ దళిత జర్నలిస్టులకు దళిత బంధు పథకం అమలు చేయాలని వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత జర్నలిస్టులందరికీ దళితబంధు అమలు చేస్తామని గతంలో జరిగిన జిల్లా సమావేశాలు, ఇంటర్నేషనల్ దళిత్ జర్నలిస్ట నెట్‌వర్క్ రాష్ట్ర స్థాయి సమావేశాల్లో మంత్రి హరీష్‌రావు హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన హామీ మేరకు దుబ్బాక నియోజకవర్గంలోని ప్రతి దళిత జర్నలిస్టుకు దళిత బంధు పథకాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. మంత్రి సూచనల మేరకు ఎంపి ప్రభాకర్‌రెడ్డికి దళిత జర్నలిస్టుల జాబితా ఇవ్వడం జరిగిందని, ఇప్పుడు అడిగితే మాట దాటవేయడం సరికాదన్నారు. ఇప్పటికైనా నాయకుల ఆలోచించి నియోజకవర్గంలో అర్హులైన దళిత జర్నలిస్టులకు దళితబంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు బాల్‌నర్సయ్య, లింగాల మహేష్, పుట్ట రాజు, గట్టు ప్రసాద్, శ్రీనివాస్, గణేష్, నాగరాజు, నాగేష్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం మైనార్టీ మహిళలకు కుట్టుమిషన్‌లు అందజేత



గజ్వేల్, అక్టోబర్ 09, మనం న్యూస్ః గజ్వేల్ నియోజకవర్గంలోని ముస్లిం మైనార్టీ మహిళలకు సీఎం కేసీఆర్ అందిస్తున్న కుట్టు మిషన్లను సోమవారం రోజున ఎఫ్‌డిసి ఛైర్మన్ ప్రతాప్‌రెడ్డి అందించారు. ఈ సందర్భంగా సుమారు 400 మందికి కుట్టు మిషన్‌లు అందించి వాటిని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి ఛైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ రాజమౌళి, ఏఎంసి ఛైర్మన్ శ్రీనివాస్, వైస్ ఛైర్మన్ జకీయొద్దీన్, పట్టణ అధ్యక్షులు నవాజ్‌మీరా, ఏఎంసి డైరెక్టర్ సయ్యద్ మతీన్, తెరాస రాష్ట్ర నాయకులు ఖాజా విరాసత్ అలీ, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల సొంతింటి కలను నెరవేర్చడానికే గృహలక్ష్మి పథకం

### ఎంపిటిసి రమ్య రవి



జగదేవ్‌పూర్, అక్టోబర్ 09, మనం న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సొంతింటి కలను నెరవేర్చడానికి గృహలక్ష్మి పథకం ద్వారా ఇంటి నిర్మాణానికి రూ. 3 లక్షల ఆర్థిక సాయం అందిస్తుందని ఎంపిటిసి రమ్య రవి అన్నారు. దాంట్లో భాగంగానే జగదేవ్‌పూర్ మండల పరిధిలోని అలీరాజ్‌పేట గ్రామ పంచాయతీ వద్ద సోమవారం లబ్ధిదారులకు గృహలక్ష్మి ఉత్తర్వుల కాపీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం.. గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ఎజెండా

## వీరాపూర్‌లో బిసి సంఘ భవనానికి భూమిపూజ

### ఎమ్మెల్యే రసమయి బాలకిషన్





బెజ్జంకి, అక్టోబర్ 09, మనం న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతుందని మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. సోమవారం రోజున బెజ్జంకి మండల పరిధిలోని తిమ్మయ్యపల్లి, బెజ్జంకి క్రాసింగ్‌లో నూతన గ్రామ పంచాయతీ భవనాల ప్రారంభం, వీరాపూర్‌లో బిసి సంఘ భవనానికిభూమిపూజ, తోటపల్లిలో గ్రంథాలయ భవనం ప్రారంభం, అంబేద్కర్ సంఘ భవనానికి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకాకముందు గ్రామాలు అభివృద్ధి చెందక అంధకారంలో ఉండే వని, కేసీఆర్ సీఎం అయ్యాక గ్రామాల్లో వేలాది కోట్లతో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రాంతం ఎడారిగా మారిందని, నేడు కేసీఆర్ సీఎం అయ్యాక కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి లక్షల ఎకరాల భూములకు సాగునీరు అందిస్తున్నారన్నారు. ఆసరా పింఛన్‌ల ద్వారా వికలాంగులకు రూ. 4016లు, వితంతువులు, ఒంటరి మహిళలు, బీడి కార్మికులకు రూ. 2016 లు పెన్షన్ ఇచ్చి ఆత్మగౌరవంతో బతికేలా చేస్తున్నారన్నారు. గతంలో కరెంటు కోతలతో రైతులు వేసిన పంటలన్నీ పాడైపోయేవని, నేడు సీఎం కేసీఆర్ అయ్యాక వ్యవసాయానికి 24 గంటల కరెంటు సరఫరా చేస్తున్నారన్నారు. ఎన్నికలు వస్తే పగటి వేషగాళ్లు వస్తారని వారి మాయమాటలకు ప్రజలు మోసపోవద్దన్నారు. పేదింటి ఆడబిడ్డల కోసం వారి పెళ్లిలకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా ఆర్థికంగా అండగా నిలుస్తున్నారన్నారు.



## డబుల్ బెడ్‌రూమ్ లబ్ధిదారులు ఆందోళన చెందవద్దు

### -మున్సిపల్ ఛైర్మన్ రాజమౌళి

గజ్వేల్, అక్టోబర్ 09, మనం న్యూస్ః గజ్వేల్‌లోని ఐఓసి ముందు, మున్సిపల్ కార్యాలయం ముందు, అంబేద్కర్ వద్ద సోమవారం డబుల్ బెడ్‌రూమ్ లబ్ధిదారులు ఆందోళన నిర్వహించారు. వారిని మున్సిపల్ ఛైర్మన్ రాజమౌళి, వైస్ ఛైర్మన్ జకీయొద్దీన్లు ప్రత్యక్షంగా కలిసి ఎలాంటి అపోహలకు వెళ్లవద్దని, అందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. కొన్ని అనివార్య కారణాల వల్ల ఇండ్ల పంపిణీలో జాప్యం జరుగుతుందన్నారు. త్వరలోనే లబ్ధిదారులకు పట్టాలు అందేవిధంగా మున్సిపల్ పాలకవర్గం తగు చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ విషయమై మంత్రి హరీష్‌రావు దృష్టికి తీసుకువెళ్లి న్యాయం జరిగేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పంబాల ర్చన, శివ కుమార్, నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పథంలో గ్రామాలు

### ఎఫ్‌డిసి ఛైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి



జగదేవ్‌పూర్, అక్టోబర్ 09, మనం న్యూస్ః సీఎం కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రంలోని గ్రామాలన్నీ అభివృద్ధి పథంలో సాగుతున్నాయని ఎఫ్‌డిసి ఛైర్మన్ ప్రతాప్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో సోమవారం పలు అభివృద్ధి పనులకు సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు రాచర్ల నరేష్ ఆధ్వర్యంలో శంకుస్థాపన, భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో పోరాటయోధుడు అమరుడు దొడ్డి కొమురయ్య విగ్రహ ఏర్పాటుకు రావడం ఆనందంగా ఉందన్నారు. ఎస్సీ కమ్యూనిటీ హాల్, కార్మిక భవనం , ముదిరాజ్‌ల కమిటీ హాల్ భవన నిర్మాణాలకు భూమిపూజ చేసుకోవడం జరిగిందని, త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. అనంతరం గృహలక్ష్మి లబ్ధిదారులకు ఉత్తర్వుల కాపీలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బాలేశం గౌడ్, ఎంపిటిసి కవిత శ్రీనివాస్‌రెడ్డి, పిఎసిఎస్ ఛైర్మన్ ఇంద్రసేనారెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు రాచర్ల నరేష్, ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షులు కిరణ్, కొండపోచమ్మ ఆలయ ఛైర్మన్ జంబుల శ్రీనివాస్‌రెడ్డితోపాటు తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్‌లోకి బజాజ్ సరికొత్త మోడల్

## నూతన వేరియంట్‌తో ఆకట్టుకుంటున్న ఎన్ 150

## సిద్దిపేట షో రూమ్‌లో మోడల్ లాంచ్




సిద్దిపేట, అక్టోబర్ 09, మనం న్యూస్ ప్రతినిధిః మోటార్ సైకిల్ రంగంలో ఎప్పటికప్పుడు నూతన వేరియంట్‌లతో యువతను ఆకట్టుకునేలా కొత్త కొత్త డిజైన్‌లతో వివిధ రకాల కెపాసిటీతో నూతన మోడళ్లను మార్కెట్‌లోకి విడుదల చేస్తున్న బజాజ్ మరో నూతన వేరియయంట్‌ను మార్కెట్‌లోకి విడుదల చేసింది. బజాజ్ ఇటీవల విడుదల చేసిన ఎన్ 150 మోడల్ సోమవారం రోజున సిద్దిపేట షో రూమ్‌లో సెలక్ట్ బజాజ్ ఎం.డి. విజయ్‌కుమార్‌రెడ్డి, హరీష్‌రెడ్డిల నేతృత్వంలో సరికొత్త మోడల్‌ను సిద్దిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మచ్చ విజిత వేణుగోపాల్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ బజాజ్ సరికొత్త మోడల్ ఎక్స్ షోరూమ్ ధర రూ.1,18,054లుగా ఉండగా నూతన మోడల్ యువతను ఇట్టే ఆకర్షిస్తుందన్నారు. నేటి యువత క్రేజ్‌కు అనుగుణంగా వివిధ రకాల మోడళ్లను ఎప్పటికప్పుడు ఆవిష్కరించి మార్కెట్‌లోకి విడుదల చేస్తూ మోటార్ సైకిల్ రంగంలో బజాజ్ ఎప్పుడూ ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సెలెక్ట్ బజాజ్ సిద్దిపేట షో రూమ్ మేనేజర్ బత్తుల రమేష్‌రెడిడ, షోరూమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రోడ్ల మరమ్మత్తులకు రూ. 65.80 కోట్లు మంజూరు

### టిఎస్‌ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి



గజ్వేల్, అక్టోబర్ 09, మనం న్యూస్ః గజ్వేల్ నియోజకవర్గంలోని రోడ్ల మరమ్మత్తులకు, రోడ్ల మెరుగుదలకు రూ.65.80 కోట్లు మంజూరైనట్లు ఎఫ్‌డిసి ఛైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గం లోని రోడ్ల మరమ్మత్తుకు, రోడ్ల మెరు గుదలకు రూ. 65.80 కోట్లు మంజూ రు చేసిన సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావులకు ప్రత్యేక ధన్యవాదా లు తెలుపుతున్నామన్నారు. గజ్వేల్ నుండి అంబేద్కర్ చౌరస్తా నుండి ముట్రాజ్‌పల్లి ఆర్ అండ్ ఆర్ కాలనీ రాజీవ్ రహదారి వరకు రోడ్డు మరమ్మత్తుకు రూ. 30 కోట్లు మంజూరయ్యాయన్నారు. మార్కుక్ నుండి నారాయణపూర్ వరకు రోడ్డు మరమ్మత్తు కోసం రూ. 23 కోట్లు మంజూ రయ్యాయని, పిడబ్ల్యుడి రోడ్ కొల్గూరు నుండి వయా అహ్మదీపూర్ సిద్దిపేట రోడ్డు మరమ్మత్తుకు రూ. 9.80 కోట్లు మంజూరయ్యాయని ప్రతాప్‌రెడ్డి తెలిపారు. మీనాజీపేట్ నుండి బస్వాపూర్ వయా కొక్కొండ రోడ్డు మరమ్మత్తుకు రూ.3 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు.

## జిల్లా స్థాయికి ఎంపికైన సెయింట్ మేరీస్ విద్యానికేతన్ విద్యార్థులు



గజ్వేల్, అక్టోబర్ 09, మనం న్యూస్ః సిద్దిపేట జిల్లాలో జరిగిన సాఫ్ట్ బాల్ పోటీలకు వివిధ ప్రాంతాల నుండి 60 మంది బాలురు, బాలికలు సీనియర్ సాఫ్ట్‌బాల్ జిల్లాజట్టు ఎంపికల్లో పాల్గొన్నారు. వారిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన బాలికల విభాగం నుండి 18 మంది బాలికలను ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. వీరు ఈనెల 15, 16, 17 తేదీలలో హన్మకొండలో జరిగే రాష్ట్ర స్థాయి సీనియర్ బాలికల సాఫ్ట్బల్ పోటీలలో పాల్గొంటారు. అదేవిధంగా బాలుర విభాగం నుండి 18 మంది విద్యార్థులను ఎంపిక చేయగా వీరు 19, 20, 21 తేదీల్లో తూప్రాన్‌లో జరిగే రాష్ట్ర స్థాయి సీనియర్ బాలుర సాఫ్ట్‌బాల్ పోటీల్లో పాల్గొననున్నారు. జిల్లా సాఫ్ట్బల్ అధ్యక్షులు నేతి కైలాసం మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో గెలిచి సిద్దిపేట జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రేణక, పాఠశాల ప్రిన్సిపల్ రాయప్ప తదితరులు పాల్గొన్నారు.



## మద్యానికి బానిసై పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

దౌల్తాబాద్, అక్టోబర్ 09, మనం న్యూస్ః మద్యానికి బానిసై పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన దౌల్తాబాద్ మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే శివ ప్రసాద్ (30) గత ఏడు సంవత్సరాల క్రితం వివాహం చేసుకున్నాడు. ఇప్పటి వరకు భార్యభర్తలు కలిసి ఉండగా ఆరు నెలలుగా మద్యానికి బానిసై ఇంట్లో భార్యతో గొడవ పెట్టుకోగా భార్య పుట్టింట్లో ఉండడంతో ఆది వారం సుమారు 8 గంటగల సమయంలో మద్యం మత్తులో ఉండి పురుగుల మందు సేవించి పడిపోగా వెంటనే 108 ఆంబులెన్స్ ద్వారా గజ్వేల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ అర్ధరాత్రి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. శివ ప్రసాద్ భార్యకు సమాచారం అందించగా ఆసుపత్రికి చేరుకొని బోరున విలపించింది. మృతునికి ఒక కుమారుడు ఉన్నాడు. ఘటనపై ఎస్ఐ చేతన్‌కుమార్‌రెడ్డి కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిర్వహించారు.

## ప్రైమరీ పాఠశాలల భవనానికి రంగులు వేయించిన ఎంపిపి



జిన్నారం, అక్టోబర్ 09, మనం న్యూస్ః జిన్నారం మండలం మంత్రి కుంట కొర్లకుంట గ్రామాల్లో ప్రైమరీ స్కూల్ భవనం, కిచెన్ షెడ్‌లకు ఎంపిపి రవిందర్ గౌడ్ రూ. 150000 సొంత నిధులతో భవనాలకు పెయింటింగ్, డ్రాయింగ్, చిత్రాలు వేయించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాతూ గ్రామాల్లోని ప్రైమరీ స్కూల్ భవనాల్లో పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటుతో పిల్లలు ఉత్తేజంతో ఉత్సాహ ంతో పాఠశాలలో చదువుతారన్నారు. పిల్లల చదువు కోసం తనవంతు సహకారంగా భవనాలకు పెయింటింగ్ వేయించడం జరిగిందన్నారు. గ్రామాల్లోని ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించి విద్యావంతులుగా తీర్చిదిద్దాలన్నారు. గ్రామస్థాయిలో చదువుకున్న పిల్లలు క్రీడారంగంలో సాంస్కృతిక రంగంలో అన్ని రంగాల్లో రాణిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రమేష్, జింకల రవిందర్, వార్డు సభ్యులు అశోక్, అంగన్‌వాడి టీచర్లు, ఉపాధ్యాయులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర పథకాలకు ఆకర్షితులై బీజేపిలోకి చేరికలు

-బిఆర్ఎస్ మాయమాటలను ప్రజలు నమ్మరు

-ప్రజా సంక్షేమం బీజేపితోనే సాధ్యం

-బీజేపిలో చేరిన వివిధ గ్రామాల మహిళలు, యువకులు

-సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే రఘునందన్‌రావు

దుబ్బాక టౌన్, అక్టోబర్ 09, మనం న్యూస్ః కేంద్రంలో ప్రధాని మోదీ ప్రవే శపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై నేడు ఎంతో మంది బీజేపిలో చేరుతున్నారని ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. సోమవారం రోజున దుబ్బాక పట్టణంలో పలు గ్రామాలకు చెందిన మహిళలు, యువకులు రఘునందన్‌రావు సమక్షంలో బీజేపి పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి ఆయన పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధికి గెలిచిన మూడేళ్లలోనే అభివృద్ధి పథంలో తీసుకువెళ్లానని, దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధి మరింత



ముందుకు తీసుకువెళ్లేందుకు కృషి చేస్తానన్నారు. తెలంగాణ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలు విసుగు చెందారని, బిఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయంగా నేడు రాష్ట్రంలో బీజేపి వైపే ప్రజలు చూస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో మరింత మంది బీజేపి పార్టీలో చేరడం తథ్యమన్నారు. రానున్న ఎన్నికల్లో బీజేపి పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ప్రధాని నరేంద్రమోదీ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రతి గడపకు తీసుకువెళ్లి బీజేపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఎన్నికల



ముందు ప్రొసీడింగ్‌ల పేర్లతో ప్రజలను మభ్య పెట్టేందుకు బిఆర్ఎస్ పార్టీ ప్రయత్నిస్తుందని, ఎన్ని ప్రొసీడింగ్‌లు ఇచ్చినా, ఎన్నికల కల్లబొల్లి మాటలు మాట్లాడినా ప్రజలెవరూ బిఆర్ఎస్‌ను నమ్మే స్థితిలో లేరన్నారు. కార్యకర్తలం దరూ సమన్వయంతో పని చేసి ఇటు రాష్ట్రంలో, దుబ్బాక నియోజకవర్గంలో పార్టీ జెండా ఎగురవేసేందుకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపి అసెంబ్లీ కన్వీనర్ ఎస్ఎన్ చారి, పార్లమెంట్ కో కన్వీనర్ చింత సంతోష్‌కుమార్ గుప్త, భూంపల్లి అక్బర్‌పేట మండల అధ్యక్షులు అరిగె కృష్ణ, నాయకులు మంద అనిల్‌రెడ్డి, పాతూరి స్వామిరెడ్డి, మాధవనేని భాను ప్రసాద్, ఇందిర, కనకవ్వ, నారాయణ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# 65 ఏళ్లలో సాధ్యం కానిది
# పదేళ్లలో చేసి చూపించాం

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

అమీన్‌పూర్, అక్టోబర్ 09, మనం న్యూస్ః అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని పిజేఆర్ కాలనీ, బీరంగూడ గుట్టపైన రూ. 22 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించిన మూడు రిజర్వాయర్లను సోమవారం స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం చక్రపురి కాలనీలో రూ.5 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించతలపెట్టిన 33/11 కెవి సబ్‌స్టేషన్ నిర్మాణ పనులకు, బంధం కొమ్ము నుండి అమీన్‌పూర్ వరకు రహదారి విస్తరణలో భాగంగా రూ. 4.80 కోట్ల హెచ్ఎండిఏ నిధులతో చేపడుతున్న విద్యుత్ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. వాణి నగర్ కాలనీలో రూ.80 లక్షలతో చేపట్టనున్న యుజిడి, సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మనిషి బతికేందుకు అవసరమైన మంచినీటిని అందించేందుకు మిషన్ భగీరథ మహత్తరమైన పథకమన్నారు. గత ప్రభుత్వాల హయాంలో అమీన్‌పూర్ మున్సిపల్ పరిధజలోని బిందెడు మంచినీటి కోసం వేల రూపాయలు ఖర్చు చేసి ట్యాంకర్ల ద్వారా నీటిని





కొనుగోలు చేసే పరిస్థితులు ఉండేవని, కానీ నేడుఆ పరిస్థితి లేదన్నారు. ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు అందిస్తున్న ఘనత బిఆర్ఎస్ పార్టీకే దక్కిందన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గ వ్యాప్తంగా హెచ్ఎండబ్ల్యూఎస్, గ్రామీణ నీటిపారుదల శాఖ విభాగాల ద్వారా ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు అందిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మంచినీటి పైపులైన్ల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా విస్తరిస్తున్న కాలనీలో ప్రజలకు అవసరమైన విద్యుత్ అందించాలనే లక్ష్యంతో చక్రపురి కాలనీలో రూ. 5 కోట్లతో 33/11 కెవి సబ్‌స్టేషన్ పనులు ప్రారంభించినట్లు తెలిపారు. నవంబర్ చివరి వారంలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయని, వచ్చే ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం బీరంగూడ గోశాల ఎదుట విద్యాభారతి సంస్థ ఆధ్వర్యంలో నిర్మించతలపెట్టిన సరస్వతి విద్యాపీఠం పాఠశాల భవన పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి , ఆయా వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు.



## ఎన్నికల నియమావళి తప్పనిసరిగా పాటించాలి

### సంగారెడ్డి జిల్లా కలెక్టర్ డా. శరత్



సంగారెడ్డి, అక్టోబర్ 09, మనం న్యూస్ః రాజకీయ పార్టీలు ఎన్నికల నియమావళిని తప్పకుండా పాటించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సూచించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఎస్పీ రమణక ఉమార్‌తో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నేపథ్యంలో నవంబర్ 3న నోటిఫికేషన్ వెలువడనుందన్నారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నేటి నుండే ప్రవర్తనా నియమావళి అమల్లోకి వస్తుందని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమన్వయంతో జిల్లాలో ఆరోగ్యకరమైన ఓటరు జాబితా తయారు చేసుకున్నామన్నారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించరాదన్నారు. సభలు, సమావేశాలు, ర్యాలీలకు ముందస్తు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. 24 గంటలు అందుబాటులో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు భవనాలపై ఎలాంటి రాజకీయపరమైన పోస్టర్లు, బ్యానర్లు, ఫ్లెక్సీలు ఉండరాదన్నారు. ఓటర్లను ప్రలోభపరచడం, ప్రమాణాలు చేయించుకోవడం నేరమని, అలాంటివి చేయకూడదనద్నారు. ఈసమావేశంలో అడిషనల్ కలెక్టర్ మాధురి, చంద్రశేఖర్, డిఆర్ఓ నగేష్, ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెర కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన



అమీన్‌పూర్, అక్టోబర్ 09, మనం న్యూస్ ప్రతినిధిః అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ మంజీర నగర్‌లో ఏర్పాటు చేసిన వడ్డెర సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని వడ్డెరల సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో వడ్డెరలకు తగు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కోటి రూపాయల ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు మల్లేష్, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సంపాదనలో 10 శాతం పేద ప్రజలకే సహాయం చేస్తా

### అన్నం ప్రవీణ్‌కుమార్




అమీన్‌పూర్, అక్టోబర్ 09, మనం న్యూస్ ప్రతినిధిః అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని అమీన్‌పూర్ గ్రామంలో అన్నం ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో వారి నివాసం వద్ద తన తండ్రి అన్నం మాణయ్య ప్రభు జ్ఞాపకార్థం సోమవారం సుమారు 400 మంది పేద ప్రజలకు నిత్యావసరాలు, ప్రతి నెల 15వ తేదీన 10 కిలోల సన్న బియ్యం, రూ. 2 వేల మెడిసిన్ అందజేశారు. నిరుపేదలకు నా వంతు సహాయం అందిస్తున్నానని రెండవ కుమారుడు ప్రవీణ్ కుమార్ తెలి పారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ నేను సంపా దించే దాంట్లో పదిశాతం పేద ప్రజలకు ఏదో రకంగా సహాయం చేస్తానన్నారు. నిత్యావసరాలు కాని పేద ఆడపిల్ల పెళ్లికి, ఆడపిల్ల చదువుకు, వృద్ధులకు, వికలాంగులకు, నిరాశ్రయులకు సేవ చేయాలనే ఆలోచనతో ఈ కార్యక్రమం తీసుకురావడం జరిగిందన్నారు. తన తండ్రి పేరు మీదు ట్రస్టు సేవలను తాను, తన పిల్లలు ముందుకు తీసుకువెళ్తామన్నారు. గతంలో కూడా అంబర్‌పేటలో సుమారు వంద మందికి ప్రతి నెల అందించడం జరిగిందన్నారు. నిజమైన పేదవారిని ప్రత్యేకంగా గుర్తించి అర్హులైన నిజమైన వారికి మాత్రమే తమ సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## జనసంద్రమైన పరేడ్ గ్రౌండ్ మైదానం

### -ముదిరాజ్‌లకు సీట్లు కేటాయించే వారికే మద్దతు

### -నీలం మధు ముదిరాజ్



జిన్నారం, అక్టోబర్ 09, మనం న్యూస్ః సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన ముదిరాజ్‌ల ఆత్మగౌరవ సభకు అతిథిగా నీలం మధు ముదిరాజ్ హాజరై మాట్లాడారు. ముదిరాజ్‌లకు ఎన్నిసీట్లు ఏ పార్టీ ఇస్తారో వారి వెంటే మేమంతా ఉంటామన్నారు. తెలంగాణ ఆత్మగౌరవం కోసం ఎలా పోరాడామో నేడు అదే ఆత్మగౌరవం ముదిరాజ్ జాతికి కూడా కావాలని పోరాడుతామన్నారు. బిసిల్లో 60 లక్షల మంది ముదిరాజ్‌లను రాజకీయ గుర్తింపు లేదా మేము బతికిలేమని అనుకుంటున్నారా అని ప్రశ్నించారు. ముదిరాజ్ బిడ్డలకు భవనాలు, చేపపిల్లలు ఇవ్వడం కాదని రాజ్యాధికారం దిశగా మేము ఎదగాలన్నారు. మద్యం, డబ్బు, ప్రలోభాలకు గురికాకుండా పోలింగ్‌బూత్‌కు వెళ్లిన రోజు జనగణమణ అని ఓటు వేయాలన్నారు. ముదిరాజ్ బిడ్డలు ఎక్కడ నిలబడితే అక్కడ వారికి ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్, నీలం మధు ముదిరాజ్, సంగారెడ్డి జిల్లా డైరెక్టర్ సుంకరబోయిన మహేష్ ముదిరాజ్, జిల్లా, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పేదలకు అండగా ఉంటా

## ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి

## దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని ఆవిష్కరించిన సర్పంచ్ యాదగిరి



దౌల్తాబాద్, అక్టోబర్ 09, మనం న్యూస్ః తెలంగాణ తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని గ్రామ సర్పంచ్ యాదగిరి ఆవిష్కరించారు. సోమవారం దౌల్తాబాద్ మండల పరిధిలోని ముబారస్‌పూర్ గ్రామంలో కురుమల సంఘ సభ్యులు దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ తొలి అమరుడు అయిన దొడ్డి కొమురయ్య ఎన్నో సాయుధ పోరాటాలు చేసి తెలంగాణ కోసం అమరుడయ్యాడన్నారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ కురుమ సంఘం నాయ



కులు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలకడం పట్ల ధన్యవాదాలు తెలిపారు. దొడ్డి కొమురయ్య ఆశయాలను నెరవేర్చేందుకు కృషి చేస్తామన్నారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా బిఆర్ఎస పార్టీ ముందుకు సాగుతుందని ఆయన స్పష్టం చేశారు. భూమికోసం, భుక్తి కోసం పేదల కోసం పోరాటం చేసిన దొడ్డి కొమురయ్య ఆశయాలను ఎల్లప్పుడూ స్మరించుకోవాలన్నారు. దుబ్బాక నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నాని, ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ రహీమొద్దీన్, పిఎసిఎస్ ఛైర్మన్ వెంకట్‌రెడ్డి, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ ప్రమాద బాధితులకు నష్టపరిహారం అందజేత



పటాన్‌చెరు, అక్టోబర్ 09, మనం న్యూస్ః పటాన్చెరు నియోజకవర్గ పరిధిలో విద్యుత్ ప్రమాదాల్లో పశు సంపదను కోల్పోయిన రైతులకు మృతి చెందిన బాలుడి కుటుంబానికి విద్యుత్ శాఖ తరుపున మంజూరైన నష్టపరిహార చెక్కులను ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి సోమవారం బాధితులకు అందజేశారు. జిన్నారం, గుమ్మడిదల, పటాన్‌చెరు మండలాల పరిధిలోని గ్రామాలకు చెందిన రైతులకు సంబంధించిన 13 బర్రెలు విద్యుత్ ప్రమాదంలో మరణించగా ఒక్కో బర్రెకు రూ. 40 ఒచొప్పున రూ. 5.20 లక్షల పరిహారం అందించారు. అదేవిధంగా విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన రిషి అనే బాలుడి కుటుంబానికి రూ. 5 లక్షల నష్టపరిహారం వారి కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి వైస్ ఛైర్మన్ ప్రభాకర్, గుమ్మడిదల జెడ్పిటిసి కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రూ. 85 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన



సంగారెడ్డి, అక్టోబర్ 09, మనం న్యూస్ః సంగారెడ్డి పట్టణం వైకుంఠపురం శ్రీమహాలక్ష్మి గోదా సమేత శ్రీ విరాట్ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో రూ. 85 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు కందాడై వరదాచార్యుల పర్యవేక్షణలో టిఎస్‌హెచ్‌డిసి ఛైర్మన్ చింతా ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. ముందుగా శ్రీవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. చింతా ప్రభాకర్‌కు ఆలయ సభ్యులు మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయంలోని వివిధ దేవతామూర్తులను దర్శింపజేశారు. అనంతరం స్వామివ ఆరి శేష వస్త్రాలతో చింతా ప్రభాకర్‌ను సన్మానించిన శ్రీమాన్ వరదాచార్యులు వేదాశీర్వచనములు అందించి ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ బొంగుల విజయ లక్ష్మి రవి, మున్సిపల్ కమీషర్ సుజాత తదితరులు పాల్గొన్నారు.



## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 09, మనం న్యూస్ః సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్‌పల్లి, పొన్నాల, కిష్టసాగర్ గ్రామాలలో సోమవారం ప్రజాప్రతినిధులు పలు అభివృద్ధి పనులకు కొబ్బరి కాయలు కొట్టి శంకుస్థాపన చేశారు. గ్రామ పంచాయతీ భవనం, ఫంక్షన్ హాల్ నిర్మాణం, మురికి కాలువలు, సిసి రోడ్లు, బిటి రోడ్లు, వీధి దీపాలు, నాలుగు వరుస రహదారుల నిర్మాణానికి సంబంధించి అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసినట్లు ఆయా గ్రామాల సర్పంచ్‌లు రవిందర్ గౌడ్, తన్నీరు రేణుక శ్రీనివాస్ , భూసాని రాజయ్య తెలిపాఉ. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి ఎల్లం, ఈజిఎస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సిద్దరబోయిన శ్రీనివాస్ ఎంపిటిసి మమత యాదగిరి, స్రవంతి, ప్రశాంత్, బిఆర్ఎస్ అర్బన్ అధ్యక్షులు ఎద్దు యాదగిరి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధిలో ఆదర్శంగా తెలంగాణ

### గజ్వేల్ ఏఎంసి ఛైర్మన్ మాదాసు శ్రీనివాస్

గజ్వేల్, అక్టోబర్ 09, మనం న్యూస్ః తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందని గజ్వేల్ ఏఎంసి ఛైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. మండల పరిధిలోని దిలాల్‌పూర్ గ్రామంలో సర్పంచ్ దివ్య దయాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏఎంసి ఛైర్మన్ శ్రీనివాస్ హైమాస్ట్ లైట్, పౌర సేవా కేంద్రం ప్రారంభించారు. అనంతరం బిసి కమ్యూనిటీ భవన నిర్మాణానికి జెడ్పిటిసి పంగ మల్లేశం, మండల పార్టీ అధ్యక్షులు బెండె మధుతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఇక్కడి నుండి ప్రాతినిధ్యం వహించడం వల్ల పల్లెల రూపురేఖలు పూర్తిగా మారిపోయాయన్నారు. నాడు సమైఖ్య పాలనలో గోరంత పనికి కొండంత చెప్పుకుని కేవలం రాజకీయ లబ్ధి పొందాలని చూసేవారన్నారు. నేడు సీఎం కేసీఆర్ పార్టీలకతీతంగా ప్రజల శ్రేయస్సు కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చి గడపగడపకు అందిస్తున్నారన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే తన ధ్యేయంగా ముందుకు వెళ్తూ అందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటూ ముందుకు వెళ్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కుక్ మండల పార్టీ అధ్యక్షులు మోర్పు కరుణాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు లచ్చిరెడ్డి, లక్ష్మారెడ్డి, శివకుమార్, అమృతరెడ్డి, కొమురయ్య, కిష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

దౌల్తాబాద్, అక్టోబర్ 09, మనం న్యూస్ః అనారోగ్యంతో మరణించిన కుటుంబానికి మేము సైతం అంటూ ఆర్థిక సాయం అందించారు సూరంపల్లి కుమార్. సోమవారం మండల పరిధిలోని ఇందుప్రియాల్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పోతరాజు బాలయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబానికి అండగా నిలిచి ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో ఉండి తినడానికి తిండిలేక ఆసుపత్రిలో వైద్యం చేయించుకోవడానికి చిల్లిగవ్వ కూడా లేకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదురై అనారోగ్యం పాలైన బాయ్యకుటుంబానికి మరింతమంది దాతలుముందుకు వచ్చి సహాయం అందించాలని కోరారు. ఆర్థిక సాయం అందించిన వారిలో పోతరాజు సుమలత రాజు, సంబగ స్వామి, వేంపల్లి శ్రీనివాస్, సూరంపల్లి ప్రవీణ్, గొడుగుపల్లి నర్సింలు, మహమ్మద్ అబ్బులు



ఉన్నారు.